పాఠశాలల్లో వైభవంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో శనివారం బతుకమ్మ సంబురాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తెచ్చి వాటి చుట్టూ తిరుగుతూ సంతోషంగా ఆడిపాడారు. దీంతో విద్యాసంస్థల్లో సందడి వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్


మిర్యాలగూడ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ : వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో..


డిండి: ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


దేవరకొండ : కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు


మిర్యాలగూడ : అభ్యాస్ ప్రైమరీ స్కూల్‌లో వేషధారణలో..


నిమదనూరు: లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో..


అడవిదేవులపల్లి : చిట్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో..


మాడుగులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


తిరుమలగిరి(సాగర్) : అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో..


హాలియా : బతుకమ్మలతో న్యూకిడ్స్ స్కూల్ విద్యార్థులు


త్రిపురారం : చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..


పెద్దవూర : జెడ్పీ హెచ్‌ఎస్‌లో..


పెద్దవూర : వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో..


నిడమనూరు : ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో..

క్లుప్తంగా

25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి


గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గౌడ కులస్తులు

మిర్యాలగూడ టౌన్ : త్వరలో వైన్స్ షాపుల టెండర్ల ప్రక్రియ ఉన్నందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లు గౌడ కులస్తులకు కేటాయించేలా చూడాలని మిర్యాలగూడకు చెందిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం డివిజన్ అధ్యక్షుడు గుండు శ్రీరాములు, సురకారపు ఉదయ్ భాస్కర్‌గౌడ్, చౌగాని వెంకన్న, అయితగోని సత్యంగౌడ్, పెద్ది సైదులు, అంతటి రాములు, పోలగాని వెంకటేష్, పాండు, హరినాథ్, వెంకన్న తదితరులు ఉన్నారు.

దస్సీ కుటుంబానికి న్యాయం చేయాలి

మిర్యాలగూడ : యూరియా కోసం వెళ్లి చనిపోయిన అడవిదేవులపల్లి మండలం గోన్యాతండాకు చెందిన మహిళా రైతు పాతులోతు దస్సీ కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని కోరుతూ ఆమె భర్త కమల శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు మాట్లాడుతూ.. అడవిదేవులపల్లి రైతు వేదిక వద్ద యూరియా కోసం దస్సీ లైన్‌లో నిలబడగా జరిగిన తోపులాటలో కిందపడిపోవడంతో కాలు విరిగిందన్నారు. దీంతో ఆమెను నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందిందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా రైతు కుటుంబసభ్యులకు ప్రభుత్వం రూ.50లక్షల నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో కొత్త మర్రెడ్డి, సేవానాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుకలు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్లాస్టిక్ వల్ల కలిగే హాని, తడి,పొడి చెత్తను విభజించడం తదితర అంశాలను విద్యార్థులకు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రాకేష్, పర్యావరణ ఇంజనీర్ సక్కునాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి


త్రిపురారంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మల్లీశ్వరి

త్రిపురారం : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు అవసరమైన పోషకాహారం తప్పకుండా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, ఏలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై శ్రద్ధ అవసరం

పెద్దఅడిశర్లపల్లి : గర్భిణులు, బాలింతలు పోషకాహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ అధికారి కేవి కృష్ణవేణి అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీఓ ఖతీజ, ఏసీడీపీఓ శాంతి, సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

చందంపేట : పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి చందులాల్ పేర్కొన్నారు. శనివారం చందంపేట మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ఆయన పాల్గొని గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేసి మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

మాడుగులపల్లి : మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, నాయకులు బొమ్మకంటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు వేముల లక్ష్మణ్, జక్కా ఇందిరా, రాచకొండ దశరథ, దారమల్ల నాగరాజు, రాజవరపు గురుస్వామి, పోరెడ్డి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం పాట్లు


యూరియా పంపిణీని పరిశీలిస్తున్న తహసీల్దార్ జంగయ్య

నిడమనూరు : యూరియా కోసం రైతులు ధర్నా చేస్తుండడంతో అధికారులు కొత్త ప్రణాళిక రూపొందించారు. రైతులు మొదట నిడమనూరు వ్యవసాయ కార్యాలయం వద్ద టోకెన్లు, నగదు చెల్లింపు రశీదులు పొందిన అనంతరం కిలోమీటరు దూరంలోని సహకార సంఘంలో యూరియా పొందాలి. దీంతో నిడమనూరు సహకార సంఘం వద్ద రైతుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు బారులుదీరారు. అనంతరం సహకార సంఘం గోదాము వద్ద బారులు క్యూలో ఉంటున్నారు. రెండు బస్తాల యూరియా కోసం ప్రతి రైతు రెండు పర్యాయాలు క్యూలైనులో నిలబడాల్సి వస్తోంది. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం యూరియా పంపిణీని తహసీల్దారు జంగయ్య పరిశీలించారు.

యూరియా కోసం బారులు

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లోని రైతులు ప్రతి రోజూ యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతులు శనివారం చెప్పులను వరుసలో ఉంచి ఎదురుచూశారు. అయితే కొంత మంది రైతులకే యూరియా టోకెన్లు అందడంతో మిగతా వారు నిరాశగా వెనుదిరిగారు. యూరియాను పారదర్శకంగా అందించాలని మండల రైతులు కోరుతున్నారు.

సాదాబైనామాల పరిష్కారానికి నోటీసులు

నిడమనూరు : సాదాబైనామాల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీలోగా తహసీల్దార్ కార్యాలయంలో భూ సంబంధిత డాక్యుమెంట్లతో హాజరుకావాలని నోటీసులో పేర్కొంటున్నారు. సాదాబైనామాల పరిష్కారానికి ఇటీవల కోర్టు పలు మార్గదర్శకాలు సూచించడంతో ఈ మేరకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. 2020లో దరఖాస్తు చేసుకున్న రైతుల సాదాబైనామాలను మాత్రమే పరిశీలిస్తున్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేయాలి


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం దామరచర్ల ఎంఈఓ బాలాజీనాయక్‌కు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దామరచర్లలో ఉపాధ్యాయుల సర్దుబాటు విద్యార్థులకు ఉపయోగపడేలా కాకుండా ఉపాధ్యాయులకు ఉపయోగపడేవిధంగా జరుగుతున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో జరగాల్సిన సర్దుబాట్లను మూడు నెలలు ఆలస్యం చేశారన్నారు. డిప్యూటేషన్లు పారదర్శకత పాటించకుండా ఇష్టారీతిన జరిగాయని ఆరోపించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంఘాల ప్రతినిధుల సమావేశం జరిపి వాస్తవ పరిస్థితిని పరిశీలించి డిప్యూటేషన్స్ జరపాలని గతంలో ఎంఈఓకు విన్నవించినప్పటికీ పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపించారు. అవసరం ఉన్నచోట్ల ఉపాధ్యాయులను కేటాయించలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ డిప్యూటేషన్లను పునః పరిశీలించి సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో పేరం సైదమ్మ, చెలకపల్లి శ్యామ్‌కుమార్, కొడిదల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కేంద్రం తూట్లు పొడుస్తోందన్నారు. కొత్త చట్టాల వల్ల కార్మికుల హక్కులు దూరం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం సీఐటీయూ పట్టణ కన్వీనర్‌గా తిరుపతి రామ్మూర్తిని ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డబ్బీకార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

రైతులు స్వయంగా విత్తనాలు పండించుకోవాలి


నీలాయిగూడెంలో వరి విత్తనోత్పత్తి సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్త హిమబిందు

త్రిపురారం : రైతులు తమకు కావాల్సిన విత్తనాలను స్వయంగా తమ పొలంలోనే పండించుకొని, నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) కంపాసాగర్ ఉద్యానవన శాస్త్రవేత్త హిమబిందు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమై విత్తనం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నీలాయిగూడెం, కంపాసాగర్ గ్రామాల్లో సాగు చేస్తున్న కేఎస్ఎమ్–1638 వరి రకం పంట పొలాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పంటల సాగుకు విత్తనాల ఎంపిక కోసం ప్రయివేటు వ్యక్తులపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. రైతులే స్వయంగా విత్తనాలు పండించుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి, నాణ్యమైన ఉత్పత్తులతో మార్కెట్‌లో మంచి ధర పొందవచ్చని సూచించారు. విత్తనాల ఎంపికకు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈఓ నాగరాజు, యంగ్ ప్రొఫెషనల్ కిరణ్, రైతులు చిన సైదులు, సోమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు


ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ఆహారం, కూరలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతులు, ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండా హోటళ్లు నిర్వహిస్తున్నట్లు తేలింది. అపరిశుభ్రత, ఆహారంలో నాణ్యత లేకపోవడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ అద్దంకి- నార్కట్‌పల్లి రోడ్డులో గల శ్రీ కృష్ణా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు రూ.50 వేలు జరిమానా, చిల్ కేఫ్ రెస్టారెంట్‌కు నోటీసులు, ఎస్ఎస్ఎఎస్ రెస్టారెంట్‌కు రూ.20 వేలు జరిమానా, ఖలీల్ దాబాకు రూ.30 వేలు, శ్రీ కృష్ణపట్నం రెస్టారెంట్‌కు రూ.30 వేలు, దావత్ బిర్యానీ హౌకు రూ.25 వేలు జరిమానా విధించామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా సాయిరాం మోటార్స్ నిర్మాణాన్ని చేపట్టుతుండటంతో సీజ్ చేశామన్నారు. టీ వనం కేఫ్‌కు నోటీసులు ఇచ్చామని, విక్రోస్ సినిమా థియేటర్ యజమాని ప్రాపర్టీ ట్యాక్సీ చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్, ఆర్ఓ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్,ఆర్ఐ,చరణ్‌తేజ,శంకర్ ఉన్నారు.

చదువుతో పాటు పోషకాహారం కీలకం

● ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

హాలియా : చిన్నారులకు చదువుతోపాటు పోషకాహారం కీలకమని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామ పరిధిలోని అలీనగర్‌లో సుమారు రూ.6లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి, తల్లుల ఆరోగ్యానికి అవసరమైన జ్ఞానం గ్రామీణస్థాయిలో అందించడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమైందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, సీడీపీఓ ఉదయశ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్‌వైజర్లు రమాదేవి, సరిత, సైదాబేగం, గౌస్య, ఫరీదాబేగం, శశికళ, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గిరిజనులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు అతి త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాదార్ పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నాయకునితండాలో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ శ్రీనివాసచారి, ఏడీఈలు దీప్తి, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, ఏఈ వెంకట్‌రెడ్డి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కృష్టా నాయక్, నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, మేరావత్ముని నాయక్, వెంపటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి ఎంపీపీఎస్‌తో పాటు మండలంలోని దోనియాల ఎంపీపీఎస్ లో టీచర్, ఆయా పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ ఆర్.నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టుకు 18 నుంచి 44 సంవత్సరాలు ఉండి ఇంటర్‌తో పాటు డీఈడీ లేదా బీఈడీ చేసినవారు అర్హులని వివరించారు. ప్రీ ప్రైమరీ టీచర్‌కు నెలకు రూ.8వేలు ఇస్తారని పేర్కొన్నారు. ఆయా పోస్టుకు 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు ఉండి 7వ తరగతి పాస్ అయిన వారు అర్హులని, నెలకు రూ.6వేల వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీ లోగా ఎంఈఓ కార్యాలయంలోదరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యారంగం బలోపేతానికి లయన్స్‌క్లబ్ సాయం

నిడమనూరు : ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి లయన్స్‌క్లబ్ తన వంతు సాయం అందిస్తోందని చైర్మన్ బెల్లె అశోక్ అన్నారు. శనివారం మండలంలోని వెనిగండ్ల ప్రాథమిక పాఠశాలకు రూ.65 వేల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చేకూరి హన్మంతరావు, పొంపాటి శ్రీనివాస్, కార్యదర్శి చిత్రం అశోక్, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం..

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులు రుక్మారెడ్డి, యాదిరెడ్డిలను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య ఘనంగా సత్కరించారు.

నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చందంపేట : దేవరకొండకు చెందిన లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ చందంపేట మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఈనెల 21న పోలేపల్లి బస్‌స్టాప్ సమీపంలోని లోకసాని పద్మారెడ్డి ఆర్గానిక్ షోరూంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని క్యాంప్ కో చైర్మన్ నల్లగాసు సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి , ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి


హాలియాలో మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామకృష్ణ

హాలియా : మహిళలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా అనుముల మండల వ్యాప్తంగా మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రత్యేక వైద్యనిపుణురాలు డాక్టర్ భవ్య గర్భిణులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. మహిళలకు రోగ నిర్ధారణ, ఎనీమియా, రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 182 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ తావునాయక్, పీహెచ్ఎన్ఓ లూర్దుమేరీ, హెచ్ఈ అనసూర్య, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, తబిత, హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఎండీ జావెద్, దయాసాగర్, లకుపతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, మౌనిక, డీఈఓ పాలని, స్వాతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : విద్యా సంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వద్ద విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సెలవుల్లో ఇంటికి వచ్చే విద్యార్థులకు సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల చెడు వ్యసనాలకు అలవాటుపడే అవకాశం ఉందని, విజ్ఞానంతో కూడిన వినోదం అలవర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

సోమ్లానాయక్ మృతి పార్టీకి తీరనిలోటు

డిండి: డిండి మండల పరిధిలోని గజరాలతండాకు చెందిన సీపీఐ నాయకుడు మూడావత్ సోమ్లానాయక్ మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సోమ్లానాయక్ మృతదేహంపై పార్టీ జెండాతోపాటు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.మైనొద్దీన్, శ్రీను, హన్మంతు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్ అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన శనివారం హాలియా పట్టణంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా చెన్ను వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంచికంటి మధు ఎన్నికయ్యారు. అనంతరం సంఘం నాయకులు నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మందా సైదులురావు గౌతమ్, పెనుగొండ సుబ్బారావు, పొంపాటి అరవింద్‌కుమార్, నెమలి వెంకట్‌రెడ్డి, మెగావత్ లోక్‌నాథ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని తిరుమలగిరి, అజ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులకు బోధన చేసేందుకు టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంఈఓ వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ ఉద్యోగానికి రూ.8 వేలు, ఆయాకు రూ.6 వేల జీతం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్ : తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఈ నెల 18, 19 తేదీలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ స్థాయి అండర్ 14, అండర్ 17 క్రీడా పోటీల్లో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ రవి కుమార్ శనివారం తెలిపారు. అండర్ 17 వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి, అండర్ 14లో ఖోఖో, కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి, అండర్ 17 ఖోఖో, కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు.